కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 15, మే 2023
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన



## బీఆర్ఎస్‌కు ఓట్లు అడిగే

# హక్కు లేదు

### బీఆర్ఎస్ పాలకులను ఊరూరా నిలదీయండి

- ధరలు పెంచి పేదల రక్తాన్ని పీల్చుకు తింటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుంటేనే ప్రజల ప్రభుత్వం
- చిన్న ఉమ్మెత్తల కార్నర్ మీటింగ్లో భట్టి విక్రమార్క వెల్లడి

2 లో



## చింతగుర్తి, అల్లిపురంలో

### మక్కకొనుగోలు కేంద్రాలు

# ప్రారంభం

### రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశం

**రైతులు పండించిన** జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నియోజకవర్గం రఘునాథ పాలెం మండలం చింతగుర్తి గ్రామం, ఖమ్మం కార్పొరేషన్ లోని అల్లిపురంలో ప్రభుత్వం మార్క్ ఫెడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పువ్వాడ ఆదివారం ప్రారంభించారు.

4వ పేజీలో..





# నిర్ణయాత్మక తీర్పు

### సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని రాష్ట్ర ప్రజలు నిర్ణయాత్మకంగా తిరస్కరించారని, బీజేపీ ప్రభుత్వం పాల్పడిన దారుణమైన అవినీతి, అసమర్ధపాలన తాలుకూ ఫలితం ఈ ఓటమి అని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఆదివారం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నాయకులు వై విక్రమ్ అద్యక్షతన జరిగింది.

3వ పేజీలో..

# బిఆర్ఎస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు



**పాదయాత్ర నుండి కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి**

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా లక్ష్మీదేవి పల్లి కాలువ నిర్మాణం చేయకుండా రంగారెడ్డి జిల్లా ప్రజలకు అన్యాయం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా 59వ రోజు ఆదివారం షాద్ నగర్ నియోజకవర్గం, కుందుర్గు మండలం, చిన్న ఉమ్మెత్తల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో భట్టి విక్రమార్క ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రాణహిత ప్రాజెక్టు ద్వారా రంగారెడ్డి జిల్లాకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో డిజైన్ చేయగా అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరిట రీడిజైన్ చేసి ప్రాణహిత ప్రాణం తీసింది అని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా రంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేయడానికి సాగు నీరు అందిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం 10 ఏండ్లు కావస్తున్న చుక్క నీరు ఇవ్వలేదని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా లక్ష్మీదేవి పల్లి వద్ద రిజర్వాయర్ నిర్మించకుంటే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగమని చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వం అదే మాట మీద నిలబడాలని ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. నీళ్లు ఇవ్వకుండా రంగారెడ్డి జిల్లా ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ పాలకులను గ్రామాల్లో తిరుగనివ్వొద్దని, అడుగడుగున నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ లక్ష్యాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చనందునే తాను పాదయాత్ర చేయాల్సి వస్తుందని వివరించారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరు మీద రాష్ట్ర ప్రభుత్వం 1.25 లక్షల కోట్ల రూపాయలను గోదావరిలో పోసి సముద్రం పాలు చేసిందని మండిపడ్డారు. బిఆర్ఎస్ పెద్దలు, కేసీఆర్ కుటుంబం రాష్ట్ర సంపదను దోపిడీ చేయడమే కాకుండా అభివృద్ధి పేరిట ఐదు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి తెలంగాణ ప్రజలను తాకట్టు పెట్టారని మండిపడ్డారు. రైతుబంధు ఇస్తున్నామన్న పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల ధరలు మూడింతలు పెంచి, డీజిల్ పై పన్నులు విధించి రైతులపై ఎకరాకు 12 వేల పైగా భారం వేస్తున్నదని వివరించారు. ఏకకాలంలో రైతులకు రుణాలు మాఫీ చేయకపోవడం వల్ల రైతులు తీసుకున్న రుణాల వడ్డీ పెరిగి, అసలు వడ్డీ కలిపి మూడు లక్షల రూపాయల వరకు అయ్యిందని, ఈ ప్రభుత్వం రైతులకు ఏమి మేలు చేసిందని నిలదీశారు. దొరల ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు బతికే పరిస్థితి లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను ఆకాశానికి పెంచేసి పేదల రక్తాలను పీల్చుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2వేల పింఛన్ ఇస్తున్నామని గొప్పలు చెబుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఊరికి నాలుగైదు బెల్ట్ షాపులను తెరిచి తాగండి...

**బిఆర్ఎస్ పాలకులను ఊరూరా నిలదీయండి**

**ధరలు పెంచి పేదల రక్తాన్ని పీల్చుకు తింటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు**

**ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుంటేనే ప్రజల ప్రభుత్వం**

**చిన్న ఉమ్మెత్తల కార్నర్ మీటింగ్లో భట్టి విక్రమార్క వెల్లడి**

తాగండి అంటూ మద్యం అమ్మకాలు పెంచుకొని పేదల నుంచి నెలకు 6 నుంచి పది వేల రూపాయల వరకు దండుకొని 2వేల రూపాయలు ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టడానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో తిండి, ఇండ్లు లేనటువంటి వారు ఉండటానికి వీలు లేదన్న లక్ష్యాన్ని పెట్టుకొని పని చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడంతో పాటు ఇల్లు లేనటువంటి పేదలకు ప్లాట్లు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్నారు. పేద, మధ్య తరగతి, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ఇంగ్లీష్ మీడియం లో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా ఐదు లక్షలు రూపాయలు వెసలబాటు కల్పిస్తామని, ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేస్తామని, కూలీలకు కూలి బంధు పథకం తీసుకొచ్చి ఏడాదికి 12,000 వారి ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ప్రభుత్వం రావాలంటే ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ రవిచంద్ర

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

హైదరాబాద్ ఆర్డీవో గార్లపాటి వెంకటేశ్వర్లు కుమారుడు సాయికిరణ్ పెళ్లి విందుకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.సాయికిరణ్ పెళ్లి ఈనెల 11వ తేదీన భార్గవితో నాగోల్ శుభం గార్డెన్స్ లో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే.రవిచంద్ర వీరి పెళ్లి కూడా హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.కాగా,వారి వివాహ విందు ఆదివారం రాత్రి హైదరాబాద్ నగర శివార్లలోని తట్టి అన్నారం జే కన్వెన్షన్ సెంటరులో ఏర్పాటు చేయగా ఎంపీ వద్దిరాజు హాజరై వధూవరులకు పుష్పగుచ్ఛమిచ్చి, అంక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు.ఎంపీ రవిచంద్రతో కలిసి మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మున్నూరుకాపు ప్రముఖులు సర్ధార్ పుటం పురుషోత్తం,మరికల్ పోత సుధీర్ కుమార్, ఆకుల రజిత్,రౌతు కనకయ్య, సోంనారాయణ, జెన్నాయికోడే జగన్మోహన్, ఎంపీ వద్దిరాజు సన్నిహితులు వేముల శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరై సాయికిరణ్,భార్గవిలను ఆశీర్వదించారు.సాయికిరణ్ తల్లీదండ్రులు వెంకటేశ్వర్లు-ఛూడామణి, భార్గవి తల్లీదండ్రులు సింగీతం అశోక్-చంద్రకళ,వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మల్లు నందినివిక్రమార్క



**కొత్తగూడెం, కెరటం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కొత్తగూడెం క్లబ్ నందు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆశ్వారావుపేట నియోజకవర్గ ఎల్ డీ ఎం ఇన్చార్జి ఏనుగుల అర్జున్ రావు-పద్మావతి కుమారుడు నవ కిషోర్ "వెడ్స్"నవ్య వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క వారితో పాటు టిపిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ మరియు టిపిసిసి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పినపాక నియోజకవర్గ ఎల్ డీ ఎం ఇన్చార్జి మోతుకూరి ధర్మారావు, భద్రాచలం నియోజకవర్గ ఎల్ డీ ఎం ఇన్చార్జి నల్లపు దుర్గాప్రసాద్, వైరా టిపిసిసి సభ్యులు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు మాళోత్ రాందాస్ నాయక్, టిపిసిసి సభ్యులు వడ్డే నారాయణ, వైరా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం నర్సిరెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు, పినపాక నియోజకవర్గ టిపిసిసి సభ్యులు చందా సంతోష్ కుమార్, గరీభ్ పేట ఎంపిటిసి కసనబోయిన భద్రం, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బాణోత్ కోటేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు పూరేటి నరేష్, బిసి సెల్ నాయకులు కేశబోయిన నరసింహ రావు, జల్లారపు సాయి చందు పాల్గొన్నారు.

## వనపర్తిలో జరుగుతున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆత్మగౌరవ సభకు తరలిన ప్రముఖులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, ఖమ్మం మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, జారె ఆదినారాయణ, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, విజయబాయి, డాక్టర్ కోటా రాంబాబు, వైరా మున్సిపల్ చైర్మన్ సుతగాని జైపాల్, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ దొడ్డా నగేష్, ఆళ్ళ మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, మైనారిటి జిల్లా నాయకులు ఇమామ్ భాయ్, పియస్ఆర్ యూత్ భాద్యులు చీకటి కార్తీక్, దుంపల రవితో పాటు ఇంకా అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు.



## తండ్రికి తలకొరివి పెట్టిన తనయురాలు పైళ్ళ గంగ శ్రీనివాస్

**సత్తుపల్లి, కెరటం న్యూస్**

సత్తుపల్లి రాజీవ్ కాలనీకి చెందిన కామెర్ల నరసింహులు(75) ఆదివారం ఉదయం తెల్లవారు జామున గుండెపోటుతో మరణించగా... కుమార్తె గంగ తండ్రికి తల కొరివి పెట్టి తనయుడుగా నిలిచింది. మృతుడు నరసింహులుకు ఒక కుమారుడు కుమార్తె కలరు, కుమారుడు కామెర్ల పెద్ది రాజు( ప్రముఖ డాన్స్ మాస్టర్) నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించగా ఈరోజు తండ్రికి తలకొరివి పెట్టడానికి తన సహోదరుడు లేని లోటును సోదరి గంగ శ్రీనివాస్ భర్తీ చేసి మహిళలకు ఆదర్శంగా నిలిచింది...ఈ దృశ్యాన్ని చూసిన గ్రామస్తులు ఆమెను అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**విజ్ఞాన్ విద్యానికేతన్ 1999 - 2000 బ్యాచ్**

### పూర్వ గురువులకు సన్మానం

**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో ఆదివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో విజ్ఞాన్ విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల 1999-2000 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం సమావేశం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఆటపాటలతో , కేరింతలతో ఉత్సాహంగా విద్యార్థులందరూ కలుసుకొని ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఈ విధంగా కలుసుకోవడం చాలా ఆనం దకరం గా ఉందని అన్నారు . అనంతరం వారు చదివిన పాఠశాల గురువులను పూర్వ విద్యార్థులు చేసన్మానించుకున్నారు . 23 సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులందరూ కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం చేసుకొని మళ్లీ మళ్లీ 25 సంవత్సరాల ఆయన తర్వాత సిల్వర్ జూబ్లీ చేసుకుందామని పూర్వ విద్యార్థులందరూ కలిసి గురువులతో చాలా సంతోషంగా మేమందరం కలిసి చేస్తామని అన్నారు. అనంతరం పూర్వ గురువులు పాపారావు, శ్రీనివాస్‌లకు పూర్వ విద్యార్థులందరూ కలిసి కేక్ కటింగ్ చేసి శాలువలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో రవి నాయుడు, ధనాలకోట రవికుమార్, రాంప్రసాద్, చైతన్య, యల్లారావు తిరుమలరావు, వెంకట చారి, ప్రేమ్ చంద్, నరేష్, నజీర్, చంద్రశేఖర్, బండారి నరేష్, వెంకటేశ్వర్లు, ఆసియా, లక్ష్మీ ప్రసన్న, సపూర, హరిణి, వనిత, స్వరూప రాణి, రాధా,వాణి, భవాని, లక్ష్మి, వాణి, సౌజన్య, తులసి పాల్గొన్నారు.

# ఖమ్మం టీఎన్జీవో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ జన్మదిన వేడుక



### అన్నం ఫౌండేషన్ లో అన్నదానం,స్వీట్లు , పంపిణీ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ పుట్టినరోజు వేడుకలను టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్, ఆర్.వి.ఎస్.సాగర్ మరియు సహచర ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నగరంలోని అన్నంసేవా ఫౌండేషన్ అనాధాశ్రమం లో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్ మానసిక రోగులకు, వృద్ధులకు అన్నదానం చేసి, పండ్లు పంపిణీ చేశారు. తొలుత ఆశ్రమంలో మామిళ్ళ రాజేందర్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ సహచర ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా అఫ్జల్ హసన్ మాట్లాడుతూ కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ నిరంతరం ఉద్యోగుల సమస్యల కొరకు పోరాడుతూ, మరోసారి నూతనంగా కేంద్రసంఘం అధ్యక్షులుగా నియకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంక్షేమం కొరకు అలుపెరగకుండా శ్రమిస్తున్న మామిళ్ళ రాజేందర్ గారు పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సంతోషా దయకం అన్నారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని సహచర ఉద్యోగులు అభిలాషించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను, రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. మజీద్,ట్రెజరర్ భాగం పవన్,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా, ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసరావు,వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న, మహిళావిభాగం అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, ఝాన్సీ,సరోజిని, డీఈవో ఫోరమ్ సెక్రెటరీ నగేష్,యూసుఫ్ అహ్మద్,బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.







## మహా అన్నదానం కార్యక్రమం ప్రారంభించిన మల్లు నందిని

**వైరా, కెరటం న్యూస్**

వైరా నియోజకవర్గం వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క అనంతరం మహా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా నందినివిక్రమార్క మాట్లాడుతూ ఆంజనేయ స్వామి దయవల్ల ప్రజలందరూ సుఖ, సంతోషాలతో, అష్టైశ్వర్యాలు తో వర్ధిల్లాలని దేవుని ప్రార్థించానని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాలోత్ రాందాస్ నాయక్ వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి మండల నాయకులు దొడ్డ పుల్లయ్య మల్లు రామకృష్ణ నూతి బాబు హరినాథ్ ముంగునూరు సత్యనారాయణ జానీ వెంకటాచారి కటారి తదితరులు పాల్గొన్నారు.


## కారేపల్లి మండలం లో ని కొత్తూరు తండా ని దత్తత తీసుకున్న మోహన్ నాయక్



**కారేపల్లి, కెరటం న్యూస్**

కారేపల్లి మండలం కొత్తూరు తండాలో పర్యటించిన మోహన్ నాయక్ కు గ్రామ ప్రజలంతా మేల తాళ్లాలతో పూల వర్షం తో ఘనంగా అపూర్వ స్వాగతం పలికారు పూల మాలలు శాలువాలతో సత్కరించారు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి మంగళ హారతులు పట్టి మోహన్ నాయక్ నుదిట తిలకం దిద్ది ఆశీసులు అంద చేశారు. మోహన్ నాయక్ గ్రామం అంతా కలియ తిరుగుతూ ప్రతి ఒక్కరినీ పలకరించారు వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు కొత్తూరు తండా దేవస్థానం అభివృద్ధి పనులు కోసం 1 లక్ష రూపాయల భారీ విరాళం అందించారు. ఇకపై గ్రామం లో చేబట్టబొయ్యే అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామస్థులతో కలిసి చర్చించారు. గ్రామంలో ప్రజలకు ఏ కష్టమొచ్చినా అన్న లా ఆదుకుంటా అని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే రాములనాయక్ గారు గుడి శంకుస్థాపన లకు వస్తారు గాని గుడికి కష్టం వస్తే రారు అని అన్నారు గ్రామం లోని యువకులకు రైతులకు అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.





## మాతృ దినోత్సవం సందర్భంగా భాగం సేవా ఫౌండేషన్ ప్రకటించిన ఎన్నారై భాగం రాకేష్

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

బోనకల్ మండలం గోవిందపురం ఏ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ భాగం రాకేష్ మాతృ దినోత్సవ సందర్భంగా భాగం సేవ ఫౌండేషన్ ప్రారంభిస్తున ్నట్లుగా అమెరికా నుంచి రాకేష్ తెలియజేశారు. ఇంతకుముందు పలు గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు భాగం రాకేష్ నిర్వహించినారు. పలు గ్రామాల కు వీధి దీపాలు పంపిణీ చేయడంతో పాటు, చర్చిలకు మసీదులకు ఆర్థిక సహాయం అందించారు. కరోనా సమయంలో పలు కుటుంబాలకు చేయూతనిచ్చారు. మాతృ దినోత్సవ సందర్భంగా భాగం సేవా ఫౌండేషన్ ద్వారా పేదవారికి వైద్య ఖర్చులకి మరియు పేద విద్యార్థులకు చదువు కొరకు ఆర్థిక సహాయం చేయనున్నట్లు భాగం రాకేష్ తెలియజేశారు. రాకేష్ చేస్తున్న సామాజిక సేవలకు మండల ప్రజలు రాకేష్ కి కృత్ఞతలు తెలుపుతున్నారు.

# నిర్ణయాత్మక తీర్పు




### నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని రాష్ట్ర ప్రజలు నిర్ణయాత్మకంగా తిరస్కరించారని, బీజేపీ ప్రభుత్వం పాల్పడిన దారుణమైన అవినీతి, అసమర్ధపాలన తాలుకూ ఫలితం ఈ ఓటమి అని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నాయకులు వై విక్రమ్ అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రధాని మోడీ నేతృత్వంలో సాగిన తీవ్రమైన మత ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని ఈ తీర్పు రుజువు చేసింది. ప్రభుత్వం పట్ల తీవ్రంగా వున్న వ్యతిరేకత కాంగ్రెస్‌కు బాగా కలిసి రాగా, అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిందని పేర్కొంది. బీజేపీకి వ్యతిరేకంగా బలమైన తీర్పునిచ్చిన కర్ణాటక ప్రజలను ఆయన అభినందించారు. మోడీ ప్రభుత్వం ఇప్పటికయినా మతం, కులం పేరుతో ఓట్లు రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. రానున్న లోకసభ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం రాకుండా విపక్షాలు ఒకటై రాబోయే ఎన్నికల్లో మోడీ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దేశ ప్రజలను చైతన్యవంతం చేయవల్సిన అవసరం వుంది అని తెలిపారు. ఒక ప్రధాని పదవిలో మోడీ వుండి దేశ లౌకికవదానికి తూట్లు పొడుస్తున్నాడు అని విమర్శించారు. రాబోయే కాలంలో ఖమ్మం నియోజకవర్గంలో పలు ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాల్సిన అవసరం వుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, నాయకులు యర్రా శ్రీనివాసురావు, దొంగల తిరుపతిరావు, %ూ% నవీన్ రెడ్డి, జావేద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మేమున్నాం నీకేం కాదు..

## వీడియో జర్నలిస్టు గణేష్ కు అండగా టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్)

## చికిత్స అందిచడంలో రాజీపడవద్దు.. వైద్యులకు నేతల సూచన..

## వీడియో జర్నలిస్ట్ గణేష్ కుటుంబానికి అండగా టిడబ్ల్యూయుజె(టీజేఎఫ్)

## గణేష్ సతీమణికి రూ.10 వేలు అందజేత...

## గణేష్ ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ఓదార్పు..



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అవ్వడంతో గత వారం రోజులుగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రశాంతి ప్రైవేట్ హాస్పిటల్ లో హెచ్ఎంటీవీ వీడియో జర్నలిస్ట్ గణేష్ చికిత్స పోందుతున్నాడు.ఆందోళన చెందుతున్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈమేరకు గణేష్ కుడబ్ల్యూయుజె(టీజేఎఫ్) యూనియన్ అండగా నిలిచింది.ఆదివారం సాయంత్రం ఖమ్మం నగరంలోని ప్రశాంతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గణేష్ ను యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రారవి, టీయుడబ్ల్యూజే, (ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యులు మన్నెబొయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి టె%శీ%జు జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్ లు గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా గణేష్ కు అందుతున్న చికిత్సను అక్కడ ఉన్న వైద్యులను మరియు మేనేజ్మెంట్ మధు ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ట్రీట్మెంట్ విషయంలో కాంప్రమైజ్ కావద్దని వైద్యులకు వారు సూచన చేశారు. త్వరగా కోలుకొని ఇంటికి వస్తావని ఆరోగ్య విషయంలో దిగులు చెందవద్దని వీడియో జర్నలిస్టు గణేష్ కు వారు ఆత్మస్థైర్యాన్ని నింపారు.వీడియో జర్నలిస్ట్ గణేష్ సతీమణికి రూ.10 వేల రూపాయలను అందజేసి తమ



ఔదర్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి జానీ పాషా, నగర అధ్యక్షులు రాఘవ, టే%శీ%జూ నగర అధ్యక్షులు యలమ%శీ%దల జగదీష్, కోశాధికారి శ్రీధర్ శర్మ, నగర కార్యదర్శి అశోక్, ఉపాధ్యక్షుడు ఉపేందర్, ప్రచార కార్యదర్శి సాయి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి - సురమాంబ తల్లి దేవాలయం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మల్లు నందిని విక్రమార్క

చింతకాని, కెరటం న్యూస్

ఆదివారం మధ్యాహ్నం మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి - సురమాంబ తల్లి దేవాలయం ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన లితెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు గౌ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క ఈ కార్యక్రమంలో చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు , ఖమ్మం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, చింతకాని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, నారగని శ్రీనివాస్ రావు , వెచ్చం మంగయ్య, కంభం వీరభద్రం ,మూతినేని వెంకటేశ్వర్లు, పరచగాని సతీష్, గౌడ సంఘ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 21న మెగా జాబ్ మేళా

చింతకాని, కెరటం న్యూస్



చింతకాని మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు చింతకాని పోలీసు వారు తెలియజేయునది ఏమనగా మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈనెల 21వ తారీకు ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ 18 వ తారీఖు లోపల చింతకాని పోలీస్ స్టేషన్ లో తమ పేరును నమోదు చేయించుకోవాలని ఎస్సై పి వెంకన్న తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పదవ తరగతి ఆపైన చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నటువంటి యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.



## మొక్కజొన్న కోనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం,కెరటం న్యూస్

రైతులు పండించిన జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామం, ఖమ్మం కార్పొరేషన్ లోని అల్లిపురంలో ప్రభుత్వం మార్క్ ఫెడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మోక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పువ్వాడ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోరెపల్లి శ్వేత మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, AB FACS చైర్మన్ భీరెడ్డి నాగచంద్ర రెడ్డి, రెవిన్యూ డివిజన్ అధికారి రవీంద్రనాథ్, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ సునిత, డి.సి..ఓ. విజయ కుమారి, మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ, తహశీల్దార్ నర్సింహరావు, వ్యవసాయ ఏ.డి.ఏ.శ్రీనివాస రెడ్డి, కార్పొరేటర్ రావూరి కరుణ సైదుబాబు, సర్పంచ్ మెంటెం రామారావు, నాయకులు మద్దినేని వెంకటరమణ, కుర్రా భాస్కర్ రావు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల్ మరింత ఉన్నత స్థానానికి ఎదగాలి



## జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

పిల్లి అఖిల్ ను జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారి స్వగ్రామమైన కోష్టాల గ్రామం నుండి అస్సాం లో జరిగిన నేషనల్ నార్త్ ఈస్ట్ రెగేట సెయిలింగ్ కాంపిటీషన్లో గోల్డ్ మెడల్ సాధించి జూనియర్ ఒలంపిక్ కు ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా పిల్లి అఖిల్ ను శాలువాలతో సత్కరించి మెమొంటోను అందజేశారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు మాట్లాడుతూ చిన్న గ్రామమైన కోష్టాల గ్రామం నుంచి ఇంటర్నేషనల్ స్థాయికి పిల్లి అఖిల్ ఎదగడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు



భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి పుట్టిన గ్రామానికి మరియు రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అఖిల్ కు మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎటువంటి అవసరం ఉన్న జిల్లా మంత్రివర్యులు సహకారంతో రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి సహకారాన్ని అందచేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పే బ్యాక్ సొసైటీ వారు పిల్లి అఖిల్ కు 17వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మరింత సహకారాన్ని అందజేయడానికి కృషి చేస్తామని అన్నారు.

## "అమ్మ"లకు సత్యమార్గం అండాదండ

### - భవాని వృద్దాశ్రమంలో చీరెల పంపిణీ

ఖమ్మం,కెరటం న్యూస్



మదర్స్ డేను పురస్కరించుకుని ఖమ్మంలోని సత్య మార్గం యూత్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరెలు పంపిణీ చేశారు. ముస్తఫానగర్ లో ఉన్న భవాని వృదాశ్రమంలోని వృద్ధ మహిళలకు గడిచిన 17 సంవత్సరాలుగా సత్యమార్గం అధినేత్రి డాక్టర్ శ్రీలక్ష్మి చీరెలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది కూడా సత్యమార్గం ఆధ్వర్యంలో వృద్ధులకు రూ.10 వేల విలువ చేసే చీరలు, దుప్పట్లు, దిండ్లు, మిఠాయిలు, పళ్ళు పంచారు. కని పెంచిన వారి ప్రేమకు దూరమై అభాగ్యులుగా బతుకుతున్న "అమ్మ"లకు చేయుతనిచ్చే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ నగేష్, సుబ్బలక్ష్మి, చంద్రశేఖర్, నగేష్, కళ్యాణి, మంజుల పాల్గొన్నారు.